

మన
భానుపుర
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

PND 24NEWS
8341816141

శనివారం 17 అక్టోబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2

అంబరాన్నంటిన దసరా సంబురం














-భక్తిశ్రద్ధలతో శమీ పూజలు
-గ్రామ గ్రామాన పండుగ శోభ
-జనసంద్రమైన జిల్లా కేంద్రం జమ్మిగడ్డ వీధులు
-సంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శమీ పూజలో పాల్గొన్న మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి,సునీత దంపతులు
-మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాధి దంపతులు
-సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి
-ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్ద పూజలు నిర్వహించిన మాజీ రాష్ట్ర తెలంగాణ పర్యాటక డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి
-ఘనంగా దుర్గాదేవి నిమజ్జనాలు

భానుపురి /సూర్యాపేట కల్చరల్

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా సంబరాలు శనివారం జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటాయి. పలు ప్రాంతాల్లో ఉండే వారంతా పండుగకు సొంత ఇళ్లకు తరలి రావడంతో గ్రామాలన్నీ కళకళలాడాయి.ఈ సందర్భంగా ఆయుధపూజ, నూతన వాహన పూజలు, చిన్నారుల పటాకుల మోతలు ,పిండివంటల గుమగుమలు ,కుటుంబ సభ్యుల బంధువుల కోలాహలంతో దసరా శోభ ఉట్టి పడింది. సాయంత్రం వేళ ప్రజలు కొత్త బట్టలు ధరించి వివిధ ఆలయాలను దర్శించుకొని జమ్మి వృక్షానికి పూజలు చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు .సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సునీత దంపతులు, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాధి దంపతులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుప్పల వేనారెడ్డి, తెలంగాణ పర్యాటక డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాజీ ఎంపీ బడుగు లింగ యాదవ్ తదితరులు దసరా ఉత్సవాలలో పాల్గొన్నారు. సర్వ మతాల ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు ప్రజలు శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వేదపండితుల ఆశీర్వచనాలు అందజేశారు. సర్వ మతాల ప్రతినిధులతో సహా పంక్తి భోజనం చేశారు. దీంతో జిల్లా అంతట ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

-విజయదశమి సందర్భంగా జిల్లా కేంద్రంలో దసరా సంబరాలు అంబరాన్ని అంటాయి

తెల్లవారుజామును నుండే పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వాడవాడ ఆయుధ పూజలతో పాటు అన్ని దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల జిల్లా పరిషత్ కార్యాలయంలో మున్సిపాలిటీ సహకారంతో శ్రీ సంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శమీ పూజకు భక్తులు బారులు తీరారు. ప్రత్యేక క్యూ లైన్ ద్వారా వెళ్లి శమీ పూజలో పాల్గొని జమ్మి చెట్టుతో పాటు స్థానికంగా అన్ని దేవాలయాల వారు ఏర్పాటుచేసిన ఉత్సవిగ్రహా దేవత మూర్తులను దర్శించుకున్నారు. సాంప్రదాయ పద్ధతిలో శమీ మంత్రం తో రూపొందించిన కరపత్రాలపై భక్తులు తమ కోరికలు రాసుకొని జమ్మి చెట్టుకు కట్టారు. దసరా రోజున పాలపిట్ట చూడటం అనాదిగా వస్తున్న ఆచారం కావడంతో అక్కడ పాలపిట్ట ను తిలకించారు. వేద పండితులు భక్తులకు శమీ ఆకు అందజేసి ఆశీర్వదించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు పెద్ద ఎత్తున తరలిరావడంతో జమ్మిగడ్డ ప్రాంతమంతా జన సంద్రమై ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ వేడుకకు మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్లు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకలకు వచ్చిన చిన్నారుల నుంచి పెద్దల వరకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తో సెల్ఫీలు దిగడం కొరకు బారులు తీరారు.

-ప్రత్యేక ఆకర్షణగా కైలాస శంకరులు

దసరా పండుగను పురస్కరించుకొని గత 32 సంవత్సరాలుగా స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో శ్రీ సంతోషిమాత దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కైలాస శంకర్ ల స్టేజి అలంకరణ జమ్మిగడ్డలో భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా హాజరైన భక్తులు కైలాస శంకరులు స్వామి అమ్మవార్లను 20 వేల మందికి పైగా భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి తమ భక్తిని చాటుకున్నారు. రాంకో సిమెంట్ కంపెనీ డీలర్ తల్లాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భక్తులందరికి ఉచిత ప్రసాదాలు పంపిణీ చేశారు. కైలాస శంకర్ స్టేజి అలంకరణ వద్ద పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున ఫోటోలు దిగారు. ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశ్వర్లు అధ్యక్షులు బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశ రావు కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు, కో కన్వీనర్ బోనగిరి విజయకుమార్ గోపారపు రాజు ఉప్పల రమేష్,నూక రవిశంకర్, శివ ప్రసాద్,తల్లాడ కృష్ణమూర్తి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

-శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ సంతోషిమాత

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం విజయదశమి రోజున శ్రీ సంతోషిమాత అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండి హోమం రుద్ర హోమం తో పాటు భవాని దీక్ష మాల ధారణ స్వాములకు పూజ నిర్వహించారు. బ్రాహ్మణ ముత్తైదువకు సుహాసిని పూజ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం వేళ దేవాలయంలో ఏర్పాటుచేసిన శమీ పూజ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదం పంపిణీ







భానుపురి/సూర్యాపేట

విజయదశమి పర్వదిన వేడుకల సందర్భంగా మంగళవారం సాయంత్రం స్థానిక జమ్మిగడ్డ యందు జిల్లా పరిషత్ కార్యాలయం వేదికగా నిర్వహించిన షమీ పూజ కార్యక్రమంలో రామ్ కో సిమెంట్స్ వారిచే దాదాపు 15 వేల మందికి ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలుగా ముందుకు వచ్చిన జిల్లా ఆదికృత డీలర్ తల్లాడ వెంకటేశ్వర్లు, రామ్ కో గ్రూప్ మేనేజర్ శివ ప్రసాద్ లు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ప్రతిఏటా దసరా ఉత్సవాలకు విచ్చేసిన ప్రజలకు ప్రసాదం పంపిణీ చేస్తున్నట్టు వివరించారు . ఈ విజయదశమి ఉత్సవాలలో పాల్గొన్న అతిథులు మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి నాయకులు పటేల్ రమేష్ రెడ్డి,కొప్పుల వేనారెడ్డి తదితరులు రామ్ కో సిమెంట్స్ నిర్వహకులను అభినందించారు.

దుర్గామాతను దర్శించుకున్న బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్





భానుపురి/తుమ్మల పెన్ పహాడ్

ఆత్మకూరు ఎస్ మండలం, తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాన్ని రాష్ట్ర బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్ సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన జానయ్య యాదవ్ కు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామ ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. మండపం వద్ద ఉన్న స్వాములతో స్నేహపూర్వకంగా మాట్లాడి, ఆధ్యాత్మిక విషయాలను పంచుకున్నారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని, బీసీ సమాజంలో చైతన్యం, ఐక్యత పెంపొందాలని ఆకాంక్షించారు.

ఆర్యవైశ్యులు శ్రీ వాసవి రక్షణ కవచం లో భాగస్వామ్యం కావాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



శ్రీ వాసవి రక్షణ కవచం సోషల్ మీడియా పేద ఆర్యవైశ్యులకు రక్షణగా ఉంటుందని శ్రీ వాసవి రక్షణ కవచం నిర్వాహకులు బచ్చు పురుషోత్తం తెలిపారు. శ్రీ వాసవి రక్షణ కవచం ద్వారా ఆర్యవైశ్యుల నుండి ప్రతినెల 100 రూపాయలు వసూలు చేసి ప్రతినెల ఒక పేద ఆర్యవైశ్య కుటుంబానికి పదివేల రూపాయల సహాయం అందిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు శ్రీ వాసవి రక్షణ కవచం లో స్వచ్ఛందంగా 180 మంది సభ్యులుగా చేరారని తెలిపారు. సూర్యాపేటకు చెందిన నీలా రాజ్యలక్ష్మి ప్రమాదవశాత్తు గాయాలు కావడంతో తొంటి ఆపరేషన్ నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. 500 మంది సభ్యులుగా చేర్చి ప్రతినెల 50 వేల రూపాయలు పేద ఆర్యవైశ్యులను గుర్తించి అందించనున్నట్లు తెలిపారు. అట్టడుగు వర్గాన ఉన్న ఆర్యవైశ్యులను సహాయం చేసేందుకు శ్రీ వాసవి రక్షణ కవచం లో ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు సభ్యులుగా చేరి సహకరించాలన్నారు. ఆసక్తి గలవారు సెల్: 9848022520 కు ఫోన్ పే చేయాలని తెలిపారు.

వేలం పాటలో 17 వేలకు అమ్మవారి చీరలు దక్కించుకున్న రాముని చంద్రుని దంపతులు



భానుపురి/వనపర్తి

దేవి శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణం లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ ధనలక్ష్మి అలంకరణ సందర్భముగా అమ్మవారికి అలంకరించిన పట్టు చీర ను వేలం పాట నిర్వహించగా రాముని చంద్రుని దంపతులు 17 వేల రూపాయలకు దక్కించు కున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి మారం గోవింద్ గుప్తా, కూనశ్రీకాంత్ రాముని హరీష్, సునీల్, ఈపూరి వెంక టేష్ ,కొండూరు నరేష్ తదితరులు పాల్గొన్నారు..

ముగిసిన దసరా సెలవులు – పునఃప్రారంభం కానున్న పాఠశాలలు

భానుపురి/ హైదరాబాద్



తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన సుదీర్ఘమైన దసరా పండుగ సెలవులు ముగింపు దశకు వచ్చాయి. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 22తో ఈ వేకేషన్ అధికారికంగా పూర్తి కానుంది.బిదీంతో అక్టోబర్ 23 (శుక్రవారం) నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు మళ్లీ క్లాసులకు హాజరు కావాల్సి ఉంటుంది. పండుగ కోసం సొంత ఊళ్లకు, నగరాల నుండి గ్రామాలకు వెళ్లిన కుటుంబాలు తిరిగి హైదరాబాద్ ప్రయాణమవుతున్నాయి. దీనివల్ల బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు రిటర్న్ ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రయాణికుల రద్దీని తట్టుకు నేందుకు తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ముఖ్యంగా విజయవాడ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ రూట్లలో అదనపు సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. రైల్వే శాఖ కూడా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ ప్రవేశ మార్గాలైన ఉప్పల్, ఎల్బీ నగర్, కూకట్పల్లి టోల్ప్లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. సెలవులు ముగియడంతో పాఠశాలల యాజమాన్యాలు కూడా విద్యాబోధనకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుం టున్నాయి. రాబోయే రోజుల్లో బతుకమ్మ, దసరా సెల వుల వల్ల జరిగిన సిలబస్ లోటును భర్తీ చేసేందుకు వీలుగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాలు తెలిపాయి.

వైద్య విద్యకు ఎంపికైన తేజశ్రీ సన్మానం

– ప్రభుత్వ పాఠశాలలో చదివి నీట్‌లో ప్రతిభ

భానుపురి/కట్టంగూర్,

ప్రతిభ ఉంటే పేదరికం ఏమాత్రం అడ్డుకాదని, కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించింది నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలానికి చెందిన వీరమల్ల తేజశ్రీ. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూనే పట్టుదలతో నీట్ పరీక్షలో విజయం సాధించి, ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్న తేజశ్రీని ఆమె తండ్రి బాల్యస్నేహితులు ఘనంగా సన్మానించారు. కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన వీరమల్ల హనుమాన్ – మంజుల దంపతుల ప్రథమ పుత్రిక అయిన తేజశ్రీ చిన్నతనం నుంచి చదువులో ముందుండేది. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఎదురైనా వెనకడుగు వేయకుండా, స్థానిక మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలోనే తన పాఠశాల విద్యను అభ్యసించింది. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు తన సంకల్ప బలం తోడు కావడంతో నీట్‌లో మెరుగైన ప్రతిభ కనబరిచింది. ప్రభుత్వ కోటాలో మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించి, తన కుటుంబానికే కాకుండా కట్టంగూర్ ప్రాంతానికే గర్వకారణంగా నిలిచింది. ఈ నేపథ్యంలో తేజశ్రీ సాధించిన అపూర్వ విజయంపై ఆమె తండ్రి చిన్ననాటి స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తేజశ్రీని శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి తమ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కూడా సరైన పట్టుదల, లక్ష్యశుద్ధితో కృషి చేస్తే వైద్య విద్య వంటి ఉన్నత కోర్సుల్లో సీట్లు సాధించవచ్చని తేజశ్రీ విజయం చాటిచెప్పిందని కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మంచి వైద్యురాలిగా (డాక్టర్‌గా) ఎదిగి, సమాజంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.?ఈ అభినందన కార్యక్రమంలో జైలర్ సంజీవరెడ్డి, బొడ్డుపల్లి రమేష్, అంతటి నగేష్, సురేష్, శ్రీనివాస్, పోగుల యాదగిరి, కొంపల్లి నాగరాజు, నర్సింగు వెంకన్న, చెరుకు శ్రీనివాస్, శ్రవణ్, మాతంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

